www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily



TUWJ
Telangana State
Union of Working Journalist





పేరులో రత్నం.. పట్టిందల్లా బంగారం

# అనితర సాధ్యుడు

- అవరోధాలను అధిరోహిస్తూ... ఎదురొడ్డి పోరాడే నైజం
- పత్రికా రంగంలో ఓ ప్రత్యేకమైన పయనం
- సామాన్య పాత్రికేయునిగా మొదలైన ప్రస్థానం
- పత్రికా నిర్వహణలో నిబద్ధతతో కూడిన ప్రయాణం
- వందలాదిమంది పాత్రికేయులకు దిశా నిర్దేశం
- గెలుపుని ముద్దాడే సంకల్ప బలం
- జర్నలిస్ట్ జిల్లా నేతగా ఆయన నియామకం ఏకగ్రీవం
- వార్తా ప్రపంచంలో మెరుస్తున్న ముత్యం ఈ రత్నం

## అనుకుంటే సాధిస్తాడు

**ఒక సాధారణ స్థాయి పాత్రికేయునిగా పత్రికా రంగంలో ప్రయాణం ప్రారంభించిన ఆయన నేడు వందలాదిమంది పాత్రికేయులకు ప్రతినిధి.. అంది వచ్చిన అవకాశాలను అనుకూలంగా మార్చుకోవడంలో సిద్ధహస్తుడైన ఆయన అనుకున్నది సాధించేంతవరకు నిద్రపోడు. ఏ పనినైనా ఒక పద్ధతి ప్రకారం చేస్తూ ఆ పనిలో తనదైన శైలిలో విజయాన్ని అందుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. వృత్తిపరంగా ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తూ సంచలనాలకు కేంద్ర బిందువుగా వాస్తవిక పరిస్థితులకు నిలువుటద్దంలా నిలుస్తూ వస్తున్న వార్త దినపత్రికలో ఒక సముచితమైన స్థానాన్ని అలంకరించిన ఆయన పత్రికా నిర్వహణలో పరుగులు పెట్టించే దూకుడుతో సాఫీగా పయనం సాగిస్తున్నారు. వందలాదిమంది పాత్రికేయులకు నిత్యం దిశానిర్దేశం చేస్తూ ఒక బాధ్యతాయుతమైన పయనాన్ని సాగిస్తున్న ఆయన జర్నలిస్టుగా మరో అరుదైన మెట్టు ఎక్కారు. జర్నలిస్ట్ నేతగా కొత్త అవతారాన్ని అధిరోహించారు. నాయకత్వ లక్షణాలకు కేరాఫ్ అడ్రస్ గా పేరున్న తనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పాత్రికేయలంతా తమ నాయకునిగా ఎన్నుకున్నారు. పత్రికా విలేకరుల సమస్యలపై గొంతెత్తి ప్రశ్నించే కీలకమైన జర్నలిస్ట్ యూనియన్ కు జిల్లా బాధ్యునిగా మరో పోరాట బాధ్యతను స్వీకరించారు.**







*– నివాస్ బట్టు*

పేరులో "రత్నం"... ఆయన పట్టిందల్లా బంగారం.. ఒక మామూలు మండల స్థాయి రిపోర్టర్ గా పత్రికా రంగంలో అడుగుపెట్టి నేడు విశ్వసనీయతకు మారుపేరుగా చలామణి అవుతున్న వార్త దినపత్రికలో ఒక కీలకమైన పాత్రను పోషిస్తున్న జాగు వెంకటరత్నం తాను అనుకున్నది సాధించే విషయంలో వెనకడుగు వేయడు. పత్రికా రంగం ప్రధానంగా ప్రింట్ మీడియా దాదాపు తిరోగమన దిశలో పయనిస్తున్న తరుణం లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వార్త దినపత్రికలో కీలకమైన బాధ్యతలు చేపట్టిన ఆయన అనతి కాలంలోనే ఆ వ్యవస్థను పరుగులు పెట్టించే విషయంలో సఫలీకృతులయ్యారు. ఆరంభంలో ఒక ఉమ్మడి ఖమ్మం జిల్లా కు మాత్రమే బాధ్యుడిగా ఉన్న ఆయన వ్యవస్థలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి ఒక క్రమబద్ధమైన పనితీరుతో యాజమాన్యం దృష్టిలో సముచితమైన స్థానాన్ని సంపాదించారు. పత్రికా నిర్వహణకు సంబంధించి ఎలాంటి అనుభవం లేకపోయినా సాధించాలనే ఆశయాన్ని బలంగా నమ్మిన ఆయన నేడు ఆ రంగంలో తెలంగాణలోనే ఒక కీలకమైన అత్యంత బాధ్యతాయుతమైన పాత్రను పోషిస్తున్నారు. వృత్తిలో భాగంగా పట్టు విడుపులు.. నిక్కచ్చితనం... నిబద్ధత వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకొని అరుదైన పాత్రను పోషిస్తూ పత్రికా బ్రాండ్ ను ఏ మాత్రం తగ్గనీయకుండా నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఏ రంగంలోనైనా అనుకున్నది సాధించాలనే సంకల్పాన్ని గట్టిగా నమ్ముకున్న ఆయన ఆ దిశగానే తాను ఎంచుకున్న ఏ మార్గాల లోనైనా ముల్లు రాళ్ళను సైతం తొక్కుకుంటూ గాయాలను అధిగమిస్తూ గమ్యాలను చేరుకోవడంలో తనను మించిన వారు లేరనే వాస్తవిక పరిస్థితిని నిరూపిస్తూ వస్తున్నారు. అదే క్రమంలో క్లిష్టమైన విపత్కర పరిస్థితిలో ఉన్న పత్రికా రంగంలో సైతం ఒడిదుడుకులను ఎదురొడ్డి విజయాన్ని ముద్దాడుతూ ముందుకు సాగుతున్న వెంకటరత్నం తాను ఎంచుకున్న వ్యవస్థకు వన్నెతెస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు..



## బాస్ టూ లీడర్

వందలాదిమంది పాత్రికేయులకు బాస్ గా ఉంటూ బాధ్యతాయుతమైన పనితీరుతో యాజమాన్యం మదిలో చెరగని ముద్ర వేసుకున్న రత్నం మరో కొత్త అవతారంలో దర్శనం ఇవ్వబోతున్నారు. తెలంగాణలోని ఒక ప్రతిష్టాత్మమైన జర్నలిస్ట్ యూనియన్ కు నాయకుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన పాత్రికేయులకు ఇంతకాలం దిశా నిర్దేశం చేస్తూ వచ్చిన ఆయన పత్రికా రంగంలో జర్నలిస్టు ఎదుర్కొంటున్న సమస్యల సైతం పరిష్కరించే దిశగా అడుగులు వేయబోతున్నారు తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూనియన్ జిల్లా బాధ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వెంకటరత్నం అనుకున్నది సాధిస్తారని నానుడిని మరోసారి పునరావృతం చేశారు యూనియన్ నేతగా జిల్లా బాధ్యతలు స్వీకరిస్తాననే సంకల్పాన్ని నిజం చేసుకున్నారు. జిల్లాలోని వందలాది మంది పాత్రికేయులు ఆయన్ని తమ జిల్లా నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో జేవి రత్నం జర్నలిస్టుల పరిష్కారం కోసం సన్నద్ధమవుతున్నారు.

